వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 15 జూన్ 2025

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**దువ్వూరు, జూన్ 14, ప్రభాతవార్త:**

ప్రతి రోజు యోగా సాధనం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో ప్రజలచే యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో యోగా గురువు తిరుమల్ రావు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సంధర్భంగా ప్రతి ఒక్కరు యోగాను నిరంతర అభ్యాసంగా వేసుకోవాలన్నారు. సంపూర్ణ ఆర్యోగం సిద్ధస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బయనపల్లె చెరువులో జేసీబీతో పనులు



**బద్వేలు ,జూన్ 14, ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని బయనపల్లి చెరువులో గత కొద్ది రోజులుగా కొంతమంది జేసీబీ సహాయంతో పనులు చేస్తూ ఆక్రమించే ప్రయత్నం జరుగుతున్నా అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారు. చెరువులు, కుంటల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు ఇప్పుడు పట్టపగలు చెరువులలో పనులు చేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. సంబంధిత వీఆర్వో పట్టించుకోకుండా కబ్జాలకు పాల్పడుతున్న వారిని ప్రోత్సహిస్తున్నారనిపలువురు విమర్శిస్తున్నారు. శని , ఆదివారాలు రెండు రోజులు సెలవు దినం కావడంతో కింది స్థాయి సిబ్బందికి తెలిసినా చూసి చూడనట్లు వ్యవహారిస్తుండడంతో పనులు చేస్తున్నారు. చెరువులో హద్దులు ఏర్పరచాలంటే అధికారులు సెలవు దినాలలో కాకుండా పని దినాలలో చేస్తారు. కానీ ఇక్కడ ఎవరు చేస్తున్నారో తెలియదు కాని సెలవులు వచ్చాయంటే బయనపల్లె చెరువుకు కన్నం వేస్తూనే ఉన్నారు. ఇప్పటికే చెరువు అంతా కబ్జాల కబంద హస్తాలలో ఉన్నకొద్ది పాటి చెరువు కూడా ఆక్రమించుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోతే బయనపల్లె చెరువు రికార్డులలో కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు.

# ఉద్యానవన పథకానికి... ఉపాధి పథకం తోడు...

**సన్న ,చిన్న కారు రైతులకు వరం ఈ పథకం... జిల్లాలో 30 మండలాల్లో ... 5 వేల ఎకరాలలో పంటల సాగే లక్ష్యం**



ఉపాధికి పూలవాసన



ఉపాధి పథకం ద్వారా సాగు చేస్తున్న మామిడి తోట

**రాజంపేట జూన్ 14 ప్రభాతవార్త**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి పథకానికి ఉద్యానవన పథకం తోడు కావడం రైతులకు వరంగా పేర్కొనవచ్చు. ప్రధానంగా సన్న చిన్న కారు రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరం. అన్నిటికంటే ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ చిన్న కారు సన్న కారు రైతులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారింది. ఉద్యానవన పంటల తోడ్పాటు పూల తోటలో కూడా సాగుకు నూరు శాతం సబ్సిడీ ఈ పథకం ద్వారా పొందవచ్చు. కరువు పిడత ప్రాంతాల్లో ఈ పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశాయి. కుటుంబానికి ఐదు ఎకరాల లోపు సొంత భూమిలో ఉన్న ఎవరైనా ఈ పథకానికి అర్హులే. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం ద్వారా 30 మండలాల్లో 5000 ఎకరాల ఉద్యానవన పంటలు సాగు చేయాలని లక్ష్యంతో అటు ఉద్యానవన శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం పక్క ప్రణాళికతో ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే 318 దరఖాస్తులు అందినట్లు ఉద్యానవన శాఖ ప్రకటించింది. ఇంకా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పళ్ళతోటల పెంపకానికి మూడు సంవత్సరాల పాటు వివిధ దశల్లో అయ్యే ఖర్చు రైతు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుంది. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పళ్ళతోటలు మరియు పూల తోటలు పెంపకానికి, రైతుల భూములు గుంతలు తీయడానికి ,మొక్కలు కొనుగోలు చేయడానికి, మొక్కలు నాటడానికి ,సంరక్షణకు, నీరు పోసేందుకు నూరు శాతం ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఉద్యానవన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు వరంగా మారింది. పళ్ళముక్కల కొనుగోలు నుంచి పంట దిగుబడి వచ్చేవరకు వివిధ దశలో అయ్యే మొత్తం ప్రభుత్వం భరించడం ఈ పథకంలో కీలకం. ఇప్పటికే 550 మంది రైతులను గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ రైతులకు అవగాహన కూడా కల్పించారు .ఈ విధానం ద్వారా రైతులకు ఎంతో ఊతమిచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.మొక్కలు నాటిన అప్పటి నుంచి... మూడేళ్ల వరకు భరోసా...!!ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు భూమి దూకి తినడం మొక్కలు కొనుగోలు చేయడం రవాణా పొలంలో గుంతలు చేయుటకు నాటేందుకు అయ్యే కూలీల ఖర్చులు కూడా ఈ పథకం ద్వారానే అందిస్తారు. ఒక్కొక్క ముక్క సంరక్షణకు వేసవిలో సుమారు పది రూపాయల నుంచి 20 రూపాయలు సహాయం అందిస్తారు పాదులు తీసి నీటిని పెట్టుకునేందుకు అదనంగా మరో 3500 ఇస్తారు ఈ మొత్తాన్ని మస్టర్ల రూపంలో హాజరుకు అనుగుణంగా ఇస్తారు ఉద్యానవన పంటలు సాగు తీసిన దగ్గర నుంచి రెండు లేదా మూడు వేల వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ ఉంటారు.


ఉద్యానవన శాఖ నిబంధనల ప్రకారం పక్కా ప్రాణాలకు సాగుచేసిన మామిడి తోట


మామిడి తోటలో అంతర పంట

### రైతులకు ఈ పథకం వరం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ఉద్యానవన పంటల సాగుకు ఉపాధి హామీని వర్తింపజేయడం రైతులకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఒక్కొక్క రైతు 5 ఎకరాల్లో పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు మామిడి కొబ్బరి దానిమ్మ సపోటా జామ చీని నిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అవకాడ పండ్ల తోటలు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా గులాబీ, మల్లెపూల తోటలకు కూడా సాగు చేయవచ్చని తెలిపారు, మునగ తోటలుకూడా ఈ పథకం ద్వారా పెంచేందుకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ పొలాల్లోనే పనిచేసుకుంటూ ఉపాధి పొందవచ్చు అంతేకాకుండా ఉద్యానవన పూల తోడ్ల సాగు ద్వారా ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు. పంట చేతికొచ్చే వరకు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని కోరారు.



## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ : డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లి క్రైమ్, జూన్ 14 ప్రభాతవార్త.**

ఇళ్లల్లో చోరీలకు పాల్పడే అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఆరుగురిని అరెస్టు చేసినట్లు డిఎస్పి మహేంద్ర తెలిపారు. నిందితుల నుంచి 150 గ్రాముల బంగారు, 762 గ్రాముల వెండి, 5.28 లక్షల నగదు ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మోలాలి అలియాస్ బాబు (52), కర్ణాటక రాష్ట్రం చింతామణి జోగుల గడ్డకు చెందిన శంకర్ (48), కురబలకోట మండలం నందిరెడ్డిగారి పల్లికి చెందిన నరసింహులు (45), మదనపల్లి బొమ్మన చెరువు పంచాయతీ పాకాలవారి పల్లికి చెందిన నవీన్ కుమార్ (30), చింతమకులపల్లి కు చెందిన అనంత విశ్వనాథరెడ్డి (65), గంగవరం మండలం, మాడుగురుకు చెందిన నిరుగట్టి రమేష్ (44) లు తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడేవారు. వీరు మదనపల్లి తాలూకా, ముదివేడు పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఆరు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు శనివారం మదనపల్లి గురుపలకోట మార్గమధ్యంలోని చేనేత నగర్ బస్ స్టాప్ ఉన్న ఆరు మంది పోలీసులు చూసి పరార్ కావడానికి ప్రయత్నించారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని ఆరు మందికి తీసుకొని విచారించగా , తెలిసింది. వారి వద్ద ఉన్న రు.20 లక్షల విలువ చేసే 150 గ్రాముల బంగారం, 762 గ్రాముల వెండి, రు. 5.28 లక్షల నగదు, దొంగతనాలకు ఉపయోగించే ఇనుప రాడ్లు స్క్రూ డ్రైవర్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. వీళ్ల గతంలో కొంతమంది లిక్కర్ కేసు దొంగతనాలు కేసులో నిందితులుగా ఉన్నారు. నిందితులను పట్టుకోవడానికి ప్రతి భ కనబరసిన మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, క్రైమ్ సీఐ చంద్రశేఖర్, ముదివేడి ఎస్ఐ దిలీప్ కుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తింపజేయాలి




**రాజంపేట జూన్ 14 ప్రభాతవార్త**

పేద విద్యార్థుల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు కూడా వర్తింపజేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం పురపాలక కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతాలతో అలమటిస్తూ అమ్మ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులలో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని, వారి సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి కూడా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, బుజ్జమ్మ, సునీత, ప్రమీల, ప్రసన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వరదాయపల్లెలో పోలీసు కళాజాత



**చాపాడు. జూన్ 14.ప్రభాత వార్త :**

మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన చిన్న వరదాయపల్లె గ్రామంలో శనివారం మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్సై చిన్న పెద్దయ్య పర్యవేక్షణలో పోలీసు కళాజాత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఫ్యాక్షన్ వలన కలిగే నష్టాలు వాటి నిర్మూలన, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, డయల్112, ఇతరత్రా నేరములపై గ్రామస్తులకు పోలీసు అధికారులు ప్రసంగంతో అదేవిధంగా కళాజాత బృందం పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చాపాడు పోలీసు సిబ్బంది కడప పోలీసుకళాజాత బృందం వారు పాల్గొన్నారు.



చంద్రన్నకు తల్లుల పాలాభిషేకం

# ప్రతి ఒక్కరు రక్తదానం చేద్దాము, బాధితులలో భరోసా నింపుదాం







**కడప జూన్ 14. ప్రభాతవార్త**

కలిసికట్టుగా బాధితులను కాపాడుదాం "ప్రపంచ రక్తదాత దినోత్సవము"లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, APSACS వారి ఆదేశాల మేరుకు ఈ రోజు కడప స్థానిక ఎయిర్పోర్ట్ మరియు NYK Office , Youth Hostel and రక్త నిధి, ప్రభ్వ సర్వోజన ఆసుపత్రి (GGH), కడప వారి సహకారం తో, బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని. Addl DM HO and జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ రవి బాబు. మరియు కడప స్థానిక ఎయిర్పోర్ట్ అధికారులు Director Sri Sujeth Kumar and Terminal Manager Sri Nikhil మరియు APSACS క్లస్టర్ ప్రోగ్రామ్మే అధికారి భాస్కర్, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. "ప్రపంచ రక్తదాత దినోత్సవము" ప్రతి సంవత్సరము లగే ఈ ఏడాది కూడా జూన్ 14వ తేదీన నిర్వహించబడుతుంది. జూన్ 14వ తేదీన "కార్ల్ లాండ్ స్టెనేర్" జన్మ దినాన్ని పురుస్కరించుకొని 2004 వ సంవత్సరం నుండి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా "ప్రపంచ రక్తదాత దినోత్సవము" ను నిర్వహిస్తున్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ జూన్ 14వ తేదీన స్వచ్ఛంద రక్తదాతందలరీని కృతజ్ఞత పూర్యకంగా వారి సేవానిరతికి అభినందనలు తెలుపుటకు కార్యవుమాలు ఏర్పాటు చేయబడుతాయి. ఆరొగ్య వంతులైన 18సం।।స నిండిన 45KG శరీర బరువు కలిగిన 60సం।।స లోపు వారందరూ సంవత్సర కాలంలో 3 నుండి 4 పర్యాయములు రక్తదానం చేసేటట్లు అవగాహన కల్పించబడుతుంది. ప్రపంచ రక్తదాతల కార్యక్రమాన్ని ప్రభుత్వ సర్వజనని ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మరియు ఈతర బ్లడ్ బ్యాంకు వారు వారం రోజుల పాటు స్వచ్ఛంద రక్తదానం చేయవలసినదిగా జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రీ. నాగరాజు APSACS క్లస్టర్ ప్రోగ్రమ్మే అధికారి భాస్కర్, ఒక ప్రకటనలో తెలియజేయడమైనది. ప్రభత్వ గుర్తింపు పొందిన రక్తనిధిలో మాత్రమే సురక్షిత రక్తం అందుబాటులో ఉంటుంది. జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సం (World Blood Donors Day) కార్యక్రమానికి ప్రత్యేకమైన Theme కలదు. అదేమంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేద్దాము, బాధితులలో భరోసా నింపుదాం, కలిసికట్టుగా బాధితులను కాపాడుదాం ఈ స్లోగన్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలి.


కలకడలో ఒకే ఉమ్మడి కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం


పేపర్లలో ఒకే ఇంట్లో 5 మందికి తల్లికి వందనం

# రక్తదానానికి యువత ముందుకు రావాలి



**కెవిపల్లి జూన్ 14 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోని వాల్మీకిపురం రక్తదానానికి యువత ముందుకు రావాలని చింతపర్తి పి. హెచ్. సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. చెరుకువారి పల్లి గ్రామం లో శనివారం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ ప్రపంచ రక్త దాతల దినోత్సవం (జూన్ 14)సందర్భంగా రక్తదానం ఎవరు చేయవచ్చు, రక్తదానం వల్ల లాభలు, అపోహలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేము, ఎంతసేపటికి సాటి మనిషి రక్తం దానం చేయాల్సిందే తప్ప వేరే దారి లేదన్నారు.రక్తదానం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి బలోపేతం చేయడమే ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం. ఆస్ట్రేలియా దేశానికి చెందిన కార్ల్ ల్యాండ్ స్టెనర్ అనే సైంటిస్ట్ 1901 సంవత్సరము లో రక్తాన్ని వర్గీకరణ చేశారు. అందుకే ఆయన గ్యానపకార్ధం ఆయన జన్మదిన రోజైన జూన్ 14ను ప్రపంచం రక్త దాతల దినోత్సవంగా 2004 సంవత్సరము నుండి జరుపుకుంటున్నాము.ప్రసవాలు, ప్రమాదాలు, శస్త్ర చికిత్సలు, క్యాన్సర్ వంటి జబ్బులు ఉన్న వారి ప్రాణాలు కాపాడటానికి రక్తాధానం ద్వారా నే సాధ్యం అన్నారు. ఆరోగ్యవంతులైన 18సంవత్సరాలనుండి 60సంవత్సరాల మధ్య వయసు లో ఉన్న వారు, కనీస బరువు 50కే. జి లు ఉన్నవారు అర్హులు. ప్రతీ 3నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు.రక్తాన్ని తీసుకునే వ్యక్తి ని "graheetha"అని ఇచ్చే వ్యక్తిని "దాత "అనీ అంటారు. ఓ గ్రూప్ ఉన్న వారు విశ్వ దాత అనీ, ఏ. బి. గ్రూప్ ఉన్నవారిని విశ్వ గ్రహీత అనీ అంటారు. రక్తదానం చేస్తే బలహీన పడి, అలసిపోతారని అనే అపోహ ఉంది, నిజానికి రక్తధానం తర్వాత ఎలాంటి బలహీనత ఉండదు. నొప్పి ఉండదు. రక్తదానం శాస్త్రియమైన, సురక్షిత మైన పద్ధతి లో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశం లేకుండా జరుగుతుంది. ఈ సంవత్సరము తీమ్ "ప్రతీ ఒక్కరూ రక్తదానం చేద్దాం, భాధితులలో భరోసా నింపుదాం, కలసికట్టుగా భాధితులను కాపాడుకుందాం."అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పర్యవేక్షకులు సుధాకర్, సీనియర్ ఏ. ఎన్. ఎమ్ అరుణ, మగ ఆరోగ్య కార్యకర్త వలిసాబ్, ఆశాకార్యకర్త రామాదేవి మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రశాంతంగా జీవించాలి



**దువ్వూరు, జూన్ 14, ప్రభాతవార్త:**

గ్రామాలలో ఎటువంటి వర్గ విభేదాలు పెట్టుకోకుండా ప్రజలు తమ పనులు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని దువ్వూరు ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నీలాపురం, దాసరిపల్లె గ్రామాలలో ట్రాఫిక్ అలాగే గ్రామ సమస్యలు, ఎర్రచందనం అక్రమ రవాణా వంటి అంశాలపై ప్రజలకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ వాహణం నడిపే సమయం లో హెల్మెట్ ధరించాలన్నారు. ఈ రెండు గ్రామాలలో గతంలో కొందరిపై ఎర్రచందనం కేసులు నమోదు అయి ఉన్నాయని అందువల్ల అటువంటి వాటిని వీడి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ట్రాఫీక్ నిబంధనలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# తల్లికి వందనంలో పాల్గొన్న కూటమి నాయకులు



**వేంపల్లి: జూన్ 14 (ప్రభాత వార్త):**

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి పట్టణంలో కూటమి ప్రభుత్వం లో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పథకం ఖతల్లికి వందనంఖ పథకం హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మరింత పతిష్టగా ముందుకు వెళ్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన కడప జిల్లా నాయకులు జీవీ రమణ, పులివెందుల నియోజకవర్గం జనసేన ఇంచార్జి డాక్టర్ హరీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి గాలి హరి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, వేంపల్లి మండల జనసేన నాయకులు పసుపులేటి శ్యామ్, మనోజ్, దేవా, మల్లికార్జున, దాసరి రవి శంకర్, ఇడుపులపాయ జయ చంద్ర, లక్ష్మణ్ మరియు ఖతల్లికి వందనంఖ పథకం తీసుకొన్న పిల్లలు మరియు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సర్పంచ్‌ను కలిసిన ఈవో మాధవరెడ్డి

**వేంపల్లి: జూన్ 14 (ప్రభాత వార్త):**

మైలవరం మండలం వేపరాల నుండి బదిలీ పై వేంపల్లి గ్రామ పంచాయతీ ఈవో గా మాధవరెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వేంపల్లి సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు ని కలిసి వేంపల్లి గ్రామపంచాయతీ స్థితిగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ వేంపల్లి గ్రామ పంచాయతీలో ఆరు నెలలుగా ఈవో లేకపోవడం, వచ్చినా డిప్యూటేషన్ పైన ఉండడం, ఆయన మళ్లీ వెళ్లడం వల్ల వేంపల్లి గ్రామ పంచాయతీ నందు పారిశుద్ధ్య సమస్య, త్రాగునీటి సమస్యలు ఏర్పడ్డాయి. కావున వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల జీతభత్యాలు, పారిశుద్ధ సమస్యలు మరియు త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వేంపల్లి సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు ఆదేశించారు

# చంద్రబాబుకు చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో ప్రధానమైన పథకం తల్లికి వందనం పథకాన్ని తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందని,ఈ సందర్భంగా ప్రొద్దుటూరులోని మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య ఆధ్వర్యంలో వసంతపేట ఆనా బంకు సర్కిల్లో 26వ వార్డు 27వ వార్డు లోని మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై చంద్రబాబు,జై లోకేష్,జై పవన్ కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున ఆనంద,ఉత్సాహాలతో సంబరాలు చేసుకోన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి మహిళకు రక్షణ ఉంటుందని దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది ఇప్పటికే ఉచిత గ్యాస్ పథకం, తల్లికి వందనం ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచితం బస్సు సౌకర్యం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు వార్డుల్లోని మహిళలు, టిడిపి నాయకులు కాచన శ్రీనివాసుల రెడ్డి,తలారి రమేష్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..



భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్ధాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలిస్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.

**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలమంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!



# కలువలతో లాభసాటి వ్యాపారం..

**చాలామంది గృహిణులకు ఒక్కోసారి ఖాళీ సమయాన్ని వృథాచేస్తున్నామనే బాధ ఉంటుంది. అయితే కేరళకు చెందిన విజీ అభి ఖాళీ సమయంలో తన మనసుకు నచ్చిన తోట పని చేస్తోంది. వందల రకాల లిలీలను పెంచుతూ నెలకు రూ.లక్షకు పైగా ఆదాయాన్నీ అందుకుంటుందీ. ఎలానో తెలుసుకుందాం...**




ఇంట్లో పని అవ్వగానే ఎప్పుడెవప్పుడు గార్డెన్‌లోకి వెళ్దామా అని ఎదురు చూస్తుంటుంది విజీ. తన గార్డెన్‌లోకి అడుగుపెట్టగానే రకరకాల రంగుల లిలీలు స్వాగతమిస్తాయి. ఫుల్‌టైం గార్డెనర్ కాకముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసేదట. అయితే పిల్లల ఆలనాపాలన చూసుకోవటం కోసం తన ఉద్యోగాన్ని వదిలేసింది. అయితే సొంతగా ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉండేది. దాంతో ఎంతో ఇష్టమైన గార్డెనింగ్‌ను ఎంచుకుంది. అందులో బొగైన్ విలియాలూ, ఆర్చిడ్లూ, గులాబీలనూ పెంచేది. అప్పుడు సామాజిక మాధ్యమాల్లో.. ఎంతోమందికి రకరకాల మొక్కలు కొనాలనే ఆసక్తి ఉందని గమనించి, వాటర్ ప్లాంట్స్‌ను పెంచుదామనుకుంది. ఇంటర్‌నెట్‌లో గార్డెనర్స్, ప్లాంటర్స్



సోషల్ మీడియా గ్రూపుల్లో చేరి మొక్కల పెంపకానికి సంబంధించిన మెలకువలు నేర్చుకుంది. అలా ఇంటర్నేషనల్ వాటర్ లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో చేరి, విదేశాల్లో ఉన్న గార్డెనర్ల సూచనలూ తీసుకునేది. ప్రస్తుతం వంద రకాలకు పైగా వాటర్ లిలీలను తన గార్డెన్‌లో పెంచడమే కాకుండా సొంతగా 'నింఫేయాశ్రీ' అనే కొత్త హైబ్రిడ్ రకాన్నీ ప్రపంచానికి పరిచయం చేసింది. మార్కెట్లో వాటర్ లిలీలకు ఉన్న డిమాండ్‌ను తెలుసుకున్న విజీ, వాటిని ఫేస్‌బుక్ ద్వారా విదేశాలకూ సరఫరా చేసేది. సీజన్లో అయితే నెలకు రూ.లక్షకు పైనే ఆదాయం వస్తోంది. 'ఇంట్లో కూర్చొని, నాకు నచ్చిన పనిచేసుకుంటూ ఆదాయాన్నీ పొందుతున్నా. అంతకంటే కావాల్సిందేముంది' అంటారు

# ఆ అపోహ వద్దు !

**అందానికి** ప్రాధాన్యం ఇచ్చేవారిలో అమ్మాయిలే ముందుంటారు కదా! దానికోసం చేయని డైటింగులు, శారీరక వ్యాయామాలుండవు. అంతేకాదు, వారు బరువు పెరగకుండా ఉండేందుకు ఆహారాన్ని చాలవరకు పరిమితం చేసుకుంటారు. ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. దీనివల్ల తరవాత వారికి తినాలని ఆసక్తి కొద్దీ తిన్నా పొట్ట కుంచించుకుపోయి, ఆహారం కాస్త ఎక్కువైనా వాంతులు అవుతుంటాయి. నెమ్మదిగా ఇదే వ్యాధిలా కూడా మారుతుంది.దీనినే

అనోరెక్సియా అంటారు. ఈ లక్షణం ఉన్నవారు ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. అయితే ఈ లక్షణాలు, టీనేజీ అమ్మాయిల్లోనూ, ముప్పైల్లోపు స్త్రీలలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల పోషకాహారలోపానికి గురవ్వడమే కాకుండా, మెదడు, గుండె, మూత్రపిండాలతో సహా శరీరంలో ప్రతి అవయవం దెబ్బతినే ప్రమాదం ఉందట. దీనిని అదుపు చేయాలంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించి ఆహార నియమాల్లో మార్పులు



తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కాబట్టి అమ్మాయిలు ముందు మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎన్ని జాగ్రత్తలు అయినా పాటించవచ్చు.

# తమలపాకు పండింది..



**అమ్మాయి అరచేయి..** ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు. ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్లు కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను వేసు కోండి. ఆరిన తరువాత కడిగేసి చూసు కోండి.



అచ్చమైన గోరింటాకు లాగే పండుతుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం కూడా పట్టదు. కావాలంటే ప్రయత్నించి చూడండి.

# ఇవి పంచుకుంటున్నారా..

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మురి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**



స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.



**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.



**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# బర్నవుట్ అవుతున్నారా ?

**ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలనిపిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు.**

ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్యమైంది. పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపై నిర్లిప్తత మొదలవుతుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్సాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది.

**తక్షణం కాకపోతే..** కొన్ని పనులు ముఖ్యమైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటాయించు కోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితా లుంటాయి.



**ప్రతిరోజూ ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించుకోవాలి. వాటిని ప్రణాళికమేరకు పూర్తిచేయగలగాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి ధ్యానం, వ్యాయామాలకు చోటివ్వాలి.

## మండల పశువైద్య అధికారిగా భాస్కర్

చిన్నమండెం జూన్14 ప్రభాతవార్త:



గాలివీడు మండల పశువైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ భాస్కర్ చిన్నమండెం మండలానికి పశు వైద్య అధికారిగా బదిలీ అయ్యి ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ గణేష్ వీరబల్లికి బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ పాడి రైతులకు అందుబాటులో ఉంటూ పశు వైద్యం చేయటానికి కృషి చేయగలనని తెలియచేసారు.

## బదిలీపై వెళ్తున్న టీచర్ తిరుపతమ్మ ఘన సన్మానం



సిద్ధవటం జూన్ 14 ప్రభాతవార్త

మండలం టక్కోలు ఎలిమెంటరీ స్కూల్‌లో 8 సంవత్సరాలుగా టీచరు బాధ్యతలు నిర్వహిస్తున్న తిరుపతమ్మ ట్రాన్స్ఫర్ కావడంతో, ఆమెకు నాగముని రెడ్డి చేతుల మీదుగా వీడ్కోలు ఘన సన్మానం చేయడమైనది ఈ సందర్భంలో నాగముని రెడ్డి మాట్లాడుతూ, విద్యను మానవత్వంతో మిళితం చేసిన టీచర్ తన సేవా ధర్మం ద్వారా టక్కోలు స్కూల్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. ఇటువంటి నిబద్ధత కలిగిన టీచర్ నేటి సమాజానికి ఎంతో అవసరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి నాగలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐని ఘనంగా సన్మానించిన టిడిపి నేతలు



తంబళ్లపల్లె జూన్ 14 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లెకు నూతనంగా వచ్చిన ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డిని శనివారం తంబళ్లపల్లె మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ ల ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు తంబళ్లపల్లెలో ట్రాఫిక్, డ్రంక్ అండ్ డ్రైవ్, శాంతి భద్రతల పై చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి మండలంలో శాంతిభద్రతల తోబాటు అసాంఘిక చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ఇందుకు మీ పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ల నరసింహులు, నాగేశ్వరరావు, టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కాలా నారాయణ, పురుషోత్తం, నరసింహులు, సుధాకర్‌రెడ్డి, సామిరెడ్డి, రెడ్డప్ప నాయుడు, శివారెడ్డి, మధు, రామాంజులు, మల్లికార్జున, రామలక్ష్మమ్మ, నరేంద్ర నాయుడు, రెడ్డప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి నియామకం

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త:



డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ టీడీ వరుణ్ కుమార్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోని 8 మంది వైద్య నిపుణులతో కూడిన బృందంలో డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డికి స్థానం లభించింది. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు 3 సం.లు పాటు పదవుల్లో కొనసాగనున్నారు. వైద్య రంగంలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికవడం పట్ల ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి శంకర్, అధ్యాపకులు డాక్టర్ కూరపాటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మధుసూదన్, ఎస్ఎల్టిఏ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, సిపిఎస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, కడప జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు రమణ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్కి, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ పదవిలో ఉన్నంతకాలం తగిన సలహాలు ఇస్తూ రాష్ట్రంలో వైద్యాభివృద్ధికి పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరికి హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

తొండూరు జూన్ 14 (ప్రభాతవార్త):

స్థానిక తొండూరు మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వద్ద ఎస్సై ఘన మద్దిలేటి మండలంలోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలాగే మద్యం సేవించి వాహనం నడిపినచో వారికి కొత్తగా వచ్చిన చట్టం ప్రకారము 10000 రూపాయలు జరిమాన విధించి వారికి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని కావున ప్రజలు ఇది గమనించి మద్యం సేవించి వాహనం నడపరాదని రోడ్డుకు ఇరువైపులా టూ వీలర్ త్రీ వీలర్ వాహనాలను అడ్డంగా పెట్టరాదని అలా పెట్టిన వారిపై చర్యలు తప్పవని ప్రజలను ఉద్దేశించి వారికి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుళ్లు ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.



## మార్కెట్‌యార్డు సెక్రటరీగా జగదీష్ నియామకం

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :



మదనపల్లె మార్కెట్‌యార్డు సెక్రటరీగా ఎన్. జగదీష్ నియామకం అయ్యారు. సత్యసాయి అనంతపురం జిల్లా కదిరి మార్కెట్‌యార్డులో సెక్రటరీగా ఉన్న జగదీష్ ఇక్కడికి బదిలీ అయ్యారు. రెండు రోజుల క్రితం ఆయన సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇన్‌చార్జ్ సెక్రటరీగా ఉన్న అభిలాష్ అడిషనల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటరీ జగదీష్ విలేకర్లతో మాట్లాడుతూ టమోటా మార్కెట్‌యార్డులో రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మార్కెట్‌యార్డులో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా యార్డులో జాక్‌పాట్ విధానాన్ని పూర్తి రద్దు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.

## వాల్మీకిపురం పశు వైద్యశాల ఏడి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డికి ప్రశంసలు.



విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో మదనపల్లి సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏడిగా పనిచేస్తున్న డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి బదిలీపై వాల్మీకిపురం ప్రాంతీయ పశు వైద్య వైద్యశాల ఏడిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు వాల్మీకిపురం పశు వైద్యశాలలో మండలానికి సంబంధించిన పలువురు రైతులు నాయకులు గండబోయినపల్లి టిడిపి నాయకులు, రైతులు పులి సత్యనారాయణ రెడ్డి కోటపల్లి ప్రభాకర్ రెడ్డి విఠలం సురేష్ రెడ్డి ఆరమడక బాబు రెడ్డి సత్యనారాయణ రెడ్డి అమరనాథ్ రెడ్డి దొరబాబు రెడ్డి యూత్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డికి వాల్మీకిపురం మండలానికి స్వాగతం పలుకుతూ బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి చింతపర్తి పశువైద్యశాల డాక్టర్ గా 11సంవత్సరాలు సేవలందించారు. బదిలీలలో భాగంగా తిరిగి వాల్మీకిపురం మండలానికి రావడంతో రైతులు నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెల్మెట్ ధరించండి : ఎస్సై రమేష్ బాబు



రామసముద్రం జూన్ 14 ప్రభాతవార్త

వాహనాలు నడిపే ప్రతి ఒక్కవాహనదారులు మద్యపానం సేవించకుండా రహదారి భద్రత నియమాలు పాటించి వాహనాల నడపాలని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు. శనివారం రామసముద్రం మండల కేంద్రంలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాహనాన్ని రహదారి భద్రతా నియమాలు పాటించి నడపాలన్నారు, ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు, ఏ ఎస్సై హిమాచలపతి, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్,కిరణ్ యాదవ్ బాలాజీ, ఖాజా బాషా పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

పీలేరు జూన్ 14 ప్రభాతవార్త :

స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని మరమ్మతులు చేయుట కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పీలేరు రూరల్ ఏఈ వినియోగదారులకు కోరారు. ట్రీ కటింగ్ వేస్ట్ ఫీడర్ తదితర పనులు చేయడం వల్ల విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ తెలిపారు ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని మనవి.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

సుండుపల్లి, జూన్ 14,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామం ఆరోగ్య పురం నందు వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు అమృ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ, అభిషేకము, తదుపరి స్వామివారికి నైవేద్యం సమర్పించడం జరిగింది వచ్చిన భక్తులు సోమవారం దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. శివరామపురం నివాసి పసుపులేటి. సంధ్యారాణి, బాలాజీలు మరియు కందుల. బాబు కుమార్, తేజస్విని 101 టెంకాయ కొట్టి మొక్కుబడి తీర్చుకొన్నారు.

## బెల్లం ఊటీ, సారా బట్టీ ధ్వంసం



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

పీలేరు జూన్ 14 ప్రభాతవార్త :

నాటు సారా గురించి జరిపిన దాడులలో కలకడ మండలం ఎనుగొండపాలెం దిగువతాండ పరిధిలో నాటు సారా బట్టి ధ్వంసం చేసి అక్కడ సారా తయారీకి సిద్ధంగా ఉన్నటువంటి 330 లీటర్ల బెల్లపు ఊటను నశింపజేసి ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని దిగువతాండ గ్రామానికి చెందిన శశి నాయక్ అనే వ్యక్తి మీద కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం రాయచోటి నిఘా టీమ్ తో కలిసి పీలేరు మండల పరిధిలో జరిపిన దాడులలో జంగంపల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మ అనే మహిళ వద్ద 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగినది. ఎవరైనా నాటు సారాను తయారుచేసిన, అమ్మిన, రవాణా చేసిన మరియు కలిగి ఉన్న చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఉర్దూస్కూల్‌లో మైక్రో ఆర్ట్‌బ్రెష్ ఎగ్జిబ్యూషన్ ప్రారంభం

### పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :

పట్టణంలోని మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నందు శనివారం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మైక్రో ఆర్ట్ ఎగ్జిబ్యూషన్‌ను ప్రారంభించారు. మైక్రో ఆర్ట్(బ్రష్) ఎగ్జిబ్యూషన్ నిర్వాహకులు పి.గౌస్ అహమ్మద్(ఇంతియాజ్) ఆధ్వర్యంలో ఎగ్జిబ్యూషన్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూదితో బియ్యంపై పెన్సిల్ లీడ్‌లు చెక్కడం సాధ్యమేనని, అదే గసగసాలు, నువ్వులపై సూదితో చెక్కడం జరగదనన్నారు. వీటిపై బ్రెష్‌తో మాత్రమే పెయింటింగ్ చేయాలని సూచించారు. గత 25ఏళ్ళగా ప్రయత్నించినా సాధ్యం కానిది, నేటితో సాధ్యమైనట్లు చేసి నిరూపించానన్నారు. గసగసాల గింజలపై జాతీయ జెండాను చిత్రీకరించడం, మహాత్మగాంధీని చిత్రీకరించడం, నెంబర్లను రాయడం, నువ్వుల గింజలపై ఇండియా మ్యాప్, ఆంగ్లంలోని అక్షరాలు రాయడం, తాజ్ మహాల్ చిత్రీకరించడం, జాతీయ పక్షి నెమలిని చిత్రీకరించడం జరిగిందన్నారు. ఈ ఎగ్జిబ్యూషన్‌లో ఎమ్మెల్యేతో పాటు ఉర్దూస్కూల్ హెచ్ఎం ఇస్మాయిల్, జమీర్, గౌస్‌ఫీర్, ఆలియాసుల్తానాలు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం గింజపై బ్రెష్‌తో వేసిన అంకెలు

# కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే స్థాయి వైసీపీకి లేదు

ప్రొద్దుటూరు, జూన్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే స్థాయి, నైతిక హక్కు వైసిపి నాయకులకు లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై వైసీపీ విమర్శలు కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో సంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పాలన సాగిస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో పోలవరం, అమరావతి పూర్తి చేయడంతో పాటు నూతన రైల్వేజోన్‌లు ఏర్పాటు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తుంటే చూస్తూ ఓర్వలేక వైసీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నం సరి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫించన్లు 4000 రూపాయలకు పెంచి చెప్పిన మాట ప్రకారం బకాయిల తో పాటు అందించిందని, మెగా డీఎస్సీ కూడా విడుదల చేసిందని, వీటితో పాటు తల్లికి వందనం ఎంత మంది పిల్లలుంటే అంతమందికి అమలు చేసిందని, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తోందని, ఐదు రూపాయలకే భోజనం వసతులు కల్పిస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించడం వీటితో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు, త్వరలోని మహా శక్తి, నిరుద్యోగ భృతి అందిస్తుందని, వీటితో పాటు తాము చెప్పని హామీ లైన ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సన్న బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం, మరణించిన మత్స్యకారుల కుటుంబానికి ఆర్థిక సహాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీ రుణాలు, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభం, 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్, ఇలా చెప్పని హామీలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ది చెప్పినా మారిపోవడం దారుణమన్నారు.



### తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా..

తనపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తూ పెట్టిన పోస్టులపై ఎమ్మెల్యే వరద ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా ప్రొద్దుటూరు ప్రజలకు తన వ్యక్తిత్వం గురించి తెలుసని తనపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసే విధంగా పోస్టులు పెట్టిన తనకు ఎలాంటి నష్టం చేకూరదని తెలిపారు. నిజంగా మీరు పెట్టిన అసత్య ఆరోపణల పోస్టులపై నిజమని నిరూపించాలని సవాల్ విసిరారు. ఒకవేళ ఆరోపణలు నిజమని నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని తెలిపారు. ఏమాత్రం సత్య దూరమైన ఆరోపణలు చేయడం వైసిపి నాయకులకే చెల్లిందని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విష ప్రచారాలు మానుకోలని హితవు పలికారు.

### అభివృద్ధి పై విమర్శలు చేయాలి..

వైసీపీ నాయకులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపై బురదజల్లే వ్యాఖ్యలు మానుకొని అభివృద్ధి విషయంలో విమర్శలు, సూచనలు చేయాలని టీఎన్టీయుసి నాయకులు కుతుబుద్దీన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయ రెడ్డి, టిడిపి నాయకులు పోసా భాస్కర్, గాలి పోతుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం

మైదుకూరు, జూన్ 14, ప్రభాతవార్త:

వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు సూక్ష్మ, స్థితీలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ముందస్తు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకు రావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా



విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



ప్రొద్దుటూరు జూన్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిగిన గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్న ఆమెని నిలబెట్టుకున్న శుభ తరుణంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి స్థానిక 26, 27వ వార్డు టిడిపి నాయకులు తలారి పుల్లయ్య తలారి రమేష్ డీలర్ కాచన శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ప్రధానమైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తూ ప్రతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసేందుకు నిధులు విడుదల చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం అభినందనీయమన్నారు. తమ ఖాతాలలో నగదు జమ చేయడంతో ప్రతి తల్లుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వస్తానన్నారు ఇప్పటికే వృద్ధాప్య పింఛన్లు పెంచారన్నారు అలాగే మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ జరుగుతుందన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించబోతున్నారని తెలిపారు. రాబోవు నాలుగేళ్లలో రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు, జూన్ 14 ప్రభాతవార్త

టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్ల రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 1000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని భోజనాన్ని ఆరగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఎఇ రామసుబ్బన్న యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, టైలర్ ప్రసాద్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, కర్ణ యాదవ్, రామయ్య గౌడ్, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఈఈగా రమేష్‌రెడ్డి నియామకం

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :



మదనపల్లె గృహనిర్మాణశాఖ(హౌసింగ్) ఈఈగా రమేష్‌రెడ్డి నియామకం అయ్యారు. గతంలో ఇక్కడే హౌసింగ్ డిఈగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై మదనపల్లె ఈఈగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఈఈ రమేష్‌రెడ్డి విలేకర్లలో మాట్లాడుతూ గృహనిర్మాణశాఖలో ఇండ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి హౌసింగ్ లేవుట్లలో లబ్దిదారులకు ఇండ్ల నిర్మాణాలపై అవనగాహన కల్పించి వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇండ్లు నిర్మిస్తున్న లబ్దిదారులకు సకాలంలో బిల్లులు కూడా చెల్లించడం జరుగుతుందన్నారు. ఏఈగా పనిచేస్తున్న దీనదయాల్ మదనపల్లె హౌసింగ్ ఇన్‌చార్జ్ డిఈగా నియామకం అయ్యారు.

## సూపర్‌సిక్స్ హామీలపై కూటమి ప్రభుత్వం విఫలం

### కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సూపర్‌సిక్స్ ఎక్కడ, మదనపల్లె జిల్లా ఏమైంది అంటూ ఏద్దేవా చేశారు. తల్లికి వందనం పథకంలో రూ.2వేలు కోత పెట్టడం అన్యాయం అన్నారు. మదనపల్లెకు మెడికల్ కళాశాల, జిల్లా కేంద్రం, బిటి కళాశాల యూనివర్శిటి, కడప-బెంగుళూరు రైల్వేలైన్ ఏమయ్యాయని ప్రశ్నించారు. అన్నదాత సుఖీభవ ఎప్పుడు అని నిలదీశారు. ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రభుత్వం చేతులు ఎత్తివేసిందన్నారు. రాష్ట్రంలో పోలవరం, రాజధాని రెండే కాదని ప్రజలకు ప్రతి ఒక్కటి అవసరమని పాలకులు సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు.

## అన్ని సౌకార్యాలపై సీబీఎస్ఈ స్కూల్ ప్రారంభం



స్కూల్ ప్రారంభిస్తున్న ఛైర్మెన్ గోపాల్‌రెడ్డి

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :

ప్రభుత్వ అన్ని అనుమతులు, అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు గ్లోబల్ సీబీఎస్ఈ స్కూల్ ప్రారంభించినట్లు ఛైర్మెన్ బి.గోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రూరల్ మండలం ఆరోగ్యవరం వద్ద కొత్తగా నిర్మించిన అనునాతన భవనాల్లో గ్లోబల్ సీబీఎస్ఈ స్కూల్, బాల బాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 23ఏళ్ళకు పైగా విద్యాబోధనలో అనుభవం ఉన్న తనకు సీబీఎస్ఈ కోర్సులో విద్య అందించేందుకు అర్హత గల ఉపాధ్యాయులను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిఎస్.వీణ, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పిల్లలకు తల్లికి వందనం వర్తింపచేయాలి

మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన తల్లికి వందనం ప్రారంభించారు. తల్లికి వందనం పథకం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు వర్తింప చేయాలని సిఐటియు నాయకులు సూచించారు. ఈ పథకం కార్మికుల పిల్లలకు పడకపోవడంతో కార్మికులందరూ తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామని ప్రభుత్వాలు హామి ఇచ్చాయన్నారు. ఎన్నికల మేనిపెస్టులో మాటలు చెప్పిన విధంగా అవి ఆచరణలో వచ్చేటప్పటికి బిన్నంగా మున్సిపల్‌కార్మికులు, అంగన్‌వాడీ కార్మికుల పిల్లలకు మొండి చేయి చూపారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ పెడరేషన్, ఏఐటియుసి నాయకులు రామక్రిష్ణ, కన్వీనర్‌లు పాల్గొన్నారు.




నిరసన తెలుపుతున్న దృశ్యం

# యోగాంధ్ర కార్యక్రమానికి విశేష స్పందన






**బద్వేలు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025లో భాగంగా పట్టణంలోని వీరారెడ్డి కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన యోగ కార్యక్రమానికి శశస్పందన లభించింది. ఈ కార్యక్రమ బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, అధ్యక్షతన మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డిల పర్యవేక్షణలో కళాశాల ప్రాంగణంలో యోగ శిక్షకులు నందగోపాల్ మరియు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం జరుగుతుందన్నారు. యోగతో మానసిక, శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. అలాగే ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి యోగ ఎంతగానో తోడ్పడుతున్నారు. అనంతరం యోగ ట్రైనర్ నంద గోపాల్ సూచనల ప్రకారం యోగ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్, రెవెన్యూ, పోలీసు, మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సిబ్బంది, ఇతర డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు, ఎస్.బి.వి.ఆర్ కళాశాల సిబ్బంది, ఎస్.బి.విఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆంధ్రాలో భాగస్వాములం అవుదాం

**రామాపురం జూన్ 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్రలో మన వంతుగా భాగస్వాములం అవుదామని మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్ పిలుపునిచ్చారు మండలంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం చేపట్టిన యోగాసనా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి యోగాసనాలు చేయడం వల్ల శారీరకంగాను దృఢంగాను చదువు పట్ల ఏకాగ్రత పెరిగి శారీరకంగా దృఢంగా ఉండవచ్చునన్నారు. ఈనెల 21న ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రం లోని విశాఖపట్నంలో పాల్గొంటారని అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్నన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగా ఆంధ్ర నినాదంతో రాష్ట్రంలో ఐదు కోట్ల మందితో యోగాసనాలు చేయించాలనే సంకల్పంతో గత నెల 21 నుండి నెలరోజుపాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగ మాస్టారులతో శిక్షణ ఇప్పిస్తూ విద్యార్థులను యువతను ఉద్యోగస్తులను మహిళలను భాగస్వామ్యం చేస్తూ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ముఖ్యంగా విద్యార్థులు యువత వినియోగించు కొని మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు



ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంఈఓ2 జయచంద్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని 13 పంచాయతీల కార్యదర్శులు మోడల్ స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదాతల సహకారం వెలకట్టలేనిది

**పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:**

రక్తదాతల సహకారం వెలకట్టలేనిదని, వీరిచ్చే రక్తదానంత అత్యవసర పరిస్థితుల్లో ఎందరో ప్రాణాలు నిలుపుతోందని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, రేగళ్ళు, తలుపులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సంయుక్తంగా ఆసురత్రి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ రక్తదాతల నుంచి సహకారం ఇకముందు కూడా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరి కొంతమంది రక్తదాతలు ముందుకు రావాలని చెప్పారు. అనంతరం వివిధ సందర్భాల్లో ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్రం బాధ్యులు డాక్టర్ నాగవేణి మాట్లాడుతూ పీలేరులో రక్తనిధి నిల్వ కేంద్రం ప్రారంభించి 18 ఏళ్ల కావస్తోందని, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యాసంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి 9,850 యూనిట్ల రక్తాన్ని సేకరించి, దాన్ని అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వినియోగించినట్లు చెప్పారు. పీలేరు రక్త నిల్వ కేంద్రం మూడుసార్లు ఉత్తమ పురస్కారాలను ప్రభుత్వం నుంచి అందుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ నాగవేణి, డాక్టర్ సరస్వతి, సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి మునాఫ్, సిబ్బంది రేగళ్ళ, తలుపుల పీహెచ్సీ సిబ్బంది పాల్గున్నారు.




పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య బృందం

## టీబీ వ్యాధిని అంతం చేద్దాం.

# వ్యాధి గ్రస్తులను కాపాడుదాం



**సుండుపల్లి, జూన్ 14,ప్రభాతవార్త:**

మండల పరిధిలో రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని సొంటం వారిపల్లి నందు టీబీ ముక్తా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా అవాగాహన కార్యక్రమం డాక్టర్. శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. టీబీ వ్యాధి గురుంచి అవగాహనా కల్పిస్తూ టీబీ వ్యాధి 60 పై పడిన వారికీ 2 షుగర్ ఉన్నవారికి 3.హెచ్ఐవి ఉన్నావారికీ 4 పొగాకు మరియు మద్యం తాగేవారికి 5 పాత టీబీ రోగులకు 6.టీబీ వ్యాధిగ్రాస్తులు ఉన్నవారి ఇంట్లో వచ్చే అవకాశం ఉంది. కావున రెండు వారల దగ్గు 2.సాయంకాలం జ్వరం 3.ఛాతిలో నొప్పి 4.దగ్గనపుడు గళ్ళతో పాటు రక్తం పడ్డం 5.ఆకలి మందగించడం 6బరువు తగ్గడం. ఈ లక్షణాలు ఉన్నవాళ్లు పరీక్ష చేయించుకొని ఉచితంగా మందులు పొందవచ్చు. పోశాఖహారం కొరకు 1000 ఇస్తారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ఓ వీర నారాయణ సిహెచ్ఓ ఎంపిహెచ్ఏ జయపాల్ సాల్మహన్ సుకన్య ఏఎన్ఎం నాగారత్నమ్మ ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం



**బ్రహ్మంగారిమఠం జూన్ 14 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని వీరబ్రహ్మేంద్ర టూరిజం పార్కు నందు వున్న ధ్యాన మందిరంలో ఎంపిడిఓ మల్లికార్జున ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఘనంగా మాక్ డ్రిల్, యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసమే కాకుండా, ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. పిల్లల్లో మెమరీ పెరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, ఎంఈఓలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, సచివాలయ మరియు వెలుగు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా యోగాసనాలు.




**తంబళ్లపల్లె జూన్ 14 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం లో శనివారం అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, సచివాలయాలు, గురుకులాలు, హాస్టల్లో అధికారులు, విద్యార్థులు యోగాసనాలు ముమ్మరంగా చేపట్టారు. శనివారం తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో స్పెషలాఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓ త్యాగరాజుల ఆధ్వర్యంలో అధికారులతో పాటు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున యోగాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న యోగాసనాల కార్యక్రమంలో పాల్గొనడం హర్షనీయమని ఈనెల 21వ తేదీన జరిగే మెగా యోగాసనాలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# హామీలను నెరవేర్చిన ఘనత సిఎందే

**వేంపల్లి: జూన్ 14:(ప్రభాత వార్త)**

ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సిఎం చంద్రబాబుదే అని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్సి కాలనీలో తల్లికి వందనం లబ్ధిదారులు సంబరాలు జరుపుకున్నారు. ఒకే కుటుంబంలోని ముగ్గురు విద్యార్థులకు తల్లికి వందనం రావడం పట్ల ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే సిఎం చంద్రబాబు చిత్రపటానికి లబ్ధిదారు కుటుంబం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కుటుంబంలోని ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకం అమలయ్యోదని, కానీ ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పినట్లుగా ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలవుతుందని, ఇలాంటి ప్రభుత్వం మళ్లీ మళ్లీ రావాలని, ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. అలాగే సిఎం చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. అనంతరం కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ చెప్పిన విధంగానే ఒక ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం రావడం హర్షణీయమన్నారు. చెప్పిన మాటను నిలబెట్టుకునే తత్వం ఏపి సిఎం చంద్రబాబు ది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, మదకశ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రక్త దాతలే నిజమైన హీరోలు

**వేంపల్లి: జూన్ 14 (ప్రభాత వార్త):**



రక్త దానం మహా దానమని,రక్త దాతలు ప్రాణ దాతలని, వారే నిజమైన హీరోలని ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు.ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రక్త దాతలు సృష్టి కర్త తో సమానమన్నారు. 18 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ తమ రక్తాన్ని మూడు నెలలకో సారి దానం చేయవచ్చు అన్నారు. భగవంతుడు మానవునికి ప్రసాదించిన అమూల్యమైన ధనం,వరం రక్తం అన్నారు. రక్త దానం చేయడం వల్ల రక్త గ్రహీత ప్రాణం కాపాడబడుతుంది, రక్త దాత ఆరోగ్యం మరింత మెరుగవుతుంది అని తులసి రెడ్డి అన్నారు. రక్త దానం పై మరింత అవగాహన అవసరం అన్నారు.

## ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



డ్రైనేజి పనులు పరిశీలిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**

పట్టణంలో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం బెంగుళూరు బస్టాండులోని డ్రైనేజి పనులు, సిసిరోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగుళూరు బస్టాండులో వర్షం వస్తే వర్షపునీటితో పాటు డ్రైనేజి నీరు బస్టాండు అంతా నిండిపోయేదన్నారు. అలాంటిది ఓ పక్క సిసిరోడ్డు నిర్మించి డ్రైనేజి కాలువ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రైనేజి నీరు బస్టాండులో నిల్వ ఉండకుండా బాహుదానదిలోకి కలపడం జరుగుతుందన్నారు. బాహుదానది ఒడ్డున కొందరు ఆక్రమణలు చేశారని వెంటనే వాటిని తొలగించి ప్రజల సంక్షేమం కోసం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రైనేజి కాలువలు ఎవరు ఆక్రమించినా ఉపేక్షించేది లేదన్నారు. వర్షాకాలంలో పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేందుకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గ్యాంగ్‌గా ఏర్పడి రోడ్లన్ని శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, డిఈ శ్రావణి, కౌన్సిలర్ గాంధీ, టిడిపి నాయకులు షంషీర్, నాదేళ్ళ శివ, జివి.నాయుడు, సురేంద్రరెడ్డి, బాబ, పూలకుంట్ల రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో యోగాంధ్ర దినోత్సవం



యోగా చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు (ఎంఎస్‌జేఈ) వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్ణకిషోర్ ఆదేశాల మేరకు జూన్ 21వరకు యోగాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దివ్యాంగుల యోగాసభకు ముఖ్య అతిధులుగా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగోపాలక్రిష్ణ, బిటి కళాశాల కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నం, రిటైర్డు ప్రొఫెసర్ శ్రీనివాసులు, ధనలక్ష్మి, డాక్టర్ మహమ్మద్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ యోగా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఇస్తుందన్నారు. యోగా కార్యక్రమంలో వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, దివ్యాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.

## మోరుకొండలో వెలిసిన

## గెవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేకపూజలు

**రామసముద్రం జూన్ 14 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని మోరుకొండపై వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భకులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం. అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయంలో పూజారి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నవ ధాన్యలు సాగుతో అధిక ప్రయోజనం



**సుండుపల్లి, జూన్ 14,ప్రభాతవార్త:**

మండలపరిధిలో రాయవరం గ్రామం లోని దిగువ జంగం పల్లి కు చెందిన మద్దిరాల రవి శంకర్ వేసిన వేరుశెనగ పంటలో చుట్టూ సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జ, అంతర పంటలు గా అలసంద, అనప, పెసర, కంది, ఎర్ర పంటలు గా ఆముదం వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ యం ఎన్ యఫ్ ఇంచార్జి రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి రైతు పలు పంటలు వేయడం వలన అధిక ప్రయోజనం పొందవచ్చునని, ప్రధాన పంట లో దిగుబడి తగ్గిన మిగతా పంటలో ఆదాయం పొందవచ్చునని వివరించారు. అనంతరం పెద్దినేని కాల్వ గ్రామం లోని బూడిడేటి పల్లి లో ఆ గ్రామ ఇంచార్జి ఎస్. వెంకటయ్య ప్రకృతి వ్యవసాయం విధానం గురించి, పి యం డి ఎస్ విధానం లో నవ ధాన్యలు సాగు గురించి, అలాగే ముదుంపాడు గ్రామ ఇంచార్జి ఆంజనేయులు రైతులుకు వివరించారు. ఇందులో యానీమాటర్ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రాజు కలిసిన నాయకులు

**సిద్ధవటం జూన్ 14 ప్రభాతవార్త**

రాజంపేట ఇన్చార్జ్ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శనివారం ఒంటిమిట్టలో ఉన్న హరిత రెస్టారెంట్ లో టిడిపి సిద్ధవటం మండల నాయకులు భేటీ అయ్యారు. అనంతరం సిద్ధవటం మండల అభివృద్ధి, పార్టీ స్థితి గతులపై చర్చించారు. మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, టిడిపి కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా పార్టీ అభివృద్ధి కి, ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు సిద్ధవటం మండల టిడిపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. జగన్మోహన్ రాజు కలిసిన పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, సీనియర్ తెలుగుదేశం నాయకుడుచెంచయ్య నాయుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య భారతి శ్రీ సరస్వతి విద్యా మందిర్ సంయుక్తంగా యోగా కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త:**

స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ నందు శనివారం ఉదయం 6:30 నుండి 7:30 వరకు యోగాంధ్రప్రదేశ్ 2025లో భాగంగా ఆరోగ్య భారతి శ్రీ సరస్వతీ విద్యా మందిర్ సంయుక్తంగా యోగా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ శేఖర్ క్రియాత్మక యోగపైన ఆసనాలు, ధ్యానం మరియు వన్ హెల్త్ వన్ నేషన్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము నందు ప్రముఖ వైద్య నిపుణులు నాగ దస్తగిరి రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు యల్లారెడ్డి, యోగా టీచర్లు రఘురామిరెడ్డి, స్వప్న పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం కన్న మిన్న



**గాలివీడు, జూన్ 14(ప్రభాతవార్త):**

రక్తదానం ప్రాణదానం కన్న మిన్న అని గాలివీడు ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 108 పైలెట్ రామాంజులు, సింగపూర్ ఆచారి వారి అధ్యక్షతన దీప బ్లడ్ బ్యాంక్ రాయచోటి వారి సహకారంతో గాలివీడు గేటు వద్ద ఉన్న ఆయుష్ చిన్నపిల్లల హాస్పిటల్ ప్రాంగణంలో డాక్టర్ మహేష్‌నాయక్ వారి సహాయ సహకారాలతో దాదాపు 45 మంది రక్తదాతలతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్న చాలా మంది నిస్సహాయకులను మనం రోజు చూస్తూనే ఉన్నాం అలాంటి వారికి మన చేతనైన సహాయంగా రక్తదానం చేసి చేయించి పరోక్షంగా తెలియని వారిని కూడా ఆదుకోవడంలో ఇది ఒక గొప్ప బృహత్ కార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఆయుష్ చిన్నపిల్లల ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ మహేష్‌నాయక్, సిబ్బంది,రక్తదాతలు పాల్గొన్నారు.

## పెనుశిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి పాదయాత్ర

**బద్వేలు, జూన్ 14, ప్రభాతవార్త**



మండలంలోని వల్లెలవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో భాగంగా వేకువ జాము నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం మరియు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ వల్లేర వారి పల్లె స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి పెనుశిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వరకు పాదయాత్ర శనివారం ఉదయం 5 గంటలకు ప్రారంభం, మొట్టమొదటిసారిగా బద్వేల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాదయాత్ర ప్రారంభించారు. ఆలయం నుండి పి. పి. కుంట వయా సుంచులూరు మీదుగా చిలకరమర్రి,తెగచర్ల పెంచలకోన కు పాదయాత్ర ఉంటుందని ప్రతి ఒక్క లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు మరియు వేద పండితులు, ఆలయాల నిర్వహకులు,ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొని యాత్రను దిగ్విజయం చేయాలని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.,తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.అన్న దాన కైంకర్యం నిర్వహించిన వారు రాజుపేట గ్రామానికి బొల్లినేని. పెంచలయ్య సతీమణి అక్కమ్మ కార్యక్రమంలో పలు ప్రముఖులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## రక్తదానం కాపాడు ప్రాణం..

# చెట్ల పెంపకం పర్యావరణ రక్ష..

**కడప కార్పొరేషన్ జూన్ 14 ప్రభాతవార్త:**

రక్తదానం మానవత్వపూర్వక సేవ రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని, అందుకే రక్తదానం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శోభా బాయ్ లు అన్నారు. భారత దేశంలో మోడీ పాలన వచ్చి 11 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శోభా భాయ్ ఆధ్వర్యంలో శనివారం కడప అక్కయ్యపల్లి అంబా భవాని గుడి ఆవరణలో తల్లి పేరుతో మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా పవిత్ర సోషల్ సర్వీస్ సొసైటీ ద్వారా బిజెపి పార్టీ సభ్యులు, హిందూ బంధువులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి, జీవనానికి చెట్లు అవసరం. అవి మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి, నేల పటుత్వాన్ని కాపాడతాయి, వాతావరణ మార్పులను నియంత్రిస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మహిళా మోక్ష జిల్లా అధ్యక్షురాలు శోభా బాయ్, బిజెపి నాయకులు బాలకృష్ణ యాదవ్, చలపతి, సురేష్, రాఘవ, పిరోజి, మండల అధ్యక్షుడు రమణ, నాగిరెడ్డి, మహేష్, చంద్ర శాలివాహన, రంగా, ప్రకాష్, లక్ష్మణ్ రావు, పల్లవి, ఆదిలక్ష్మి, సునీత, సంధ్య పాల్గొన్నారు.




